
నవరసాల్లో
శృంగారానిది
మొదటి స్థానం!
ఈ చరాచర
సృష్టి అంతా
శృంగార
రసాధిదేవత
వరప్రసాదం.
మన దైనందిన
జీవితంతో
విడదీయ లేని
బంధంగల
శృంగార రసాన్ని
ఆ గౌరవంతోనే
చూడాలిగానీ
మలినం
ఆపాదించ
కూడదు.
అలిసి సొలసి
ఇల్లు చేరిన
పతితలకో
పన్నీటి జల్లు!

శృంగార కథ



# ప్రణయ గీతారహస్యం

-యం. ఉదయభాను

పక్షుల కిలకిలారావాల చప్పుడుకు నెమ్మదిగా కళ్లు విప్పింది పావని. తల తిప్పకుండానే కళ్లు అటూ ఇటూ తిప్పుతూ గదంతా కలియజూసింది.

పావనికి రాత్రి ఎంతో అందంగా అలంకరించబడి వున్న పూలపాన్పు చెల్లాచెదురై యుద్ధరంగాన్ని తలపుకు తెచ్చింది. నెమ్మదిగా మస్తిష్కంలో జ్ఞాపక శకలాలు ఒకొటొక్కటిగా పేర్చుకుంది. రాత్రి జరిగిన తీపి యుద్ధం జ్ఞాపకం రాగానే ఊపిరి బిగపట్టినట్టయి సిగ్గుతో రెండు చేతుల్లో మొహం దాచుకుంది.

వేళ్లసందుల్లోంచి చూపును కుడివైపుకు తిప్పింది. యుద్ధంలో విజయం సాధించిన వీరుడిలా తృప్తిగా పడుకుని వున్నాడు అరవింద్. ''హమ్మయ్య'' అనుకుని నెమ్మదిగా మంచంపైనుంచి లేవడానికి ప్రయత్నించింది.

''ఛీ...ఛీ... ఇదేమిటి? తన చీర అరవింద్ చుట్టుకున్నాడు?'' అనుకుంటూ అతని నిద్రకు భంగం వాటిల్లకుండా నెమ్మదిగా తన చీర తీసుకుని మంచం దిగింది.



ఎదురుగా వున్న అద్దం ముందు సుఖ పారవశ్యపు మైకం వదుల్చుకోవడానికిగాను వళ్లు విరుచుకోగానే అద్దం నవ్వినట్టయి అటు చూసింది. జారిన పైటలోని అందాలను చూడగానే-

'అయ్యయ్యో! ఇప్పుడెలా బయటకి వెళ్లేది?' అనుకుంది. ఒకింత సిగ్గుతో కూడిన భయం ఆవహించింది. ఆడపడుచులను, తోడికోడళ్లను తప్పించుకోవడం ఎలా? అనుకుంటూ మంచానికి మరోవైపు పడివున్న జాకెట్ తీసుకుని వేసుకుంది. అద్దంలో మొహం చూసుకుంటూ అక్కడక్కడ అంటిన కాటుక మరకలు, కుంకుమ రేఖలు సరిచేసుకుని పమిట సర్దుకుని గదిలోనుండి బయటకు వెళ్లడానికి తయారైంది. హఠాత్తుగా ఎవరో చెయ్యిపట్టి లాగినట్టయి అరవింద్ వళ్లో వాలిపడింది.

ఎప్పుడు లేచాడో కొత్త పెళ్లికొడుకు పావనిని వాటేసుకున్నాడు.

''అబ్బా! వదలండి'' అనగానే మరింత గట్టిగా వాటేసుకున్నాడు అరవింద్.

''అదేం పని...వదలమంటుంటే''

''నువ్వేగా వదులుగా వుందన్నావు. అందుకే ఈ పట్టు. అయినా అప్పుడే లేచావే?'' పావని కళ్లల్లోకి చూస్తూ అడిగాడు అరవింద్.

''చాల్లెండి మీ భాషా ప్రావీణ్యం. ఈ మూడురోజులూ ఇలాగే తలుపులు తెరువకుండా వుండిపోదామనలేదు నయం''

''నాకైతే ఇలాగే వుండిపోవాలని వుంది''


''వాళ్లెండి ఎవరైనా వింటే నవ్వుతారు''

నిజానికి పావనికి కూడా ఇలాగే గువ్వ పిట్టలా వదిగిపోయి వుండాలని వుంది. కానీ స్త్రీ సహజమైన సిగ్గువల్ల తన మనసులోని మాట చెప్పలేదు.

సున్నితంగా అతని కౌగిలి విడిపించుకుని శోభనం గదిలోంచిబయటపడింది.

★★★

మరో నాలుగు పక్షం రోజులు అలాంటి తీపి ఉదయాలను అతని వక్షంపైనే గడిపింది. ఇద్దరిలోనూ ప్రణయోధృతి తగ్గింది.




A కార్టూన్

ఆ రాత్రి భోజనాలు అయిన తరువాత మనవరాల్ని డాబాపైకి తీసుకెళ్లి తన మంచంపై కూర్చోబెట్టుకుంది.

వెన్నెల పిండారబోసినట్లుంది. కొబ్బరాకులు పైనుండి వెన్నెలను చూస్తే మనసు నిండిపోతుంది.

పెళ్లికిముందు అలా డాబాపై వెన్నెట్లో పడుకుని రేడియోలో ఛాయాగీత్ వినడం ఇద్దరికీ అలవాటు. ఆ సమయంలో ఆకాశంలోని వెన్నెల వెలుగంతా పావని కళ్లల్లో కనిపించేది.

ఆ అలవాటు ప్రకారమే వర్ధనమ్మ ట్రాన్సిస్టర్ ఆన్ చేసిం ది. కానీ పావని

ఓరోజు అతని కోరిక విని అవాక్కయింది. విద్యాధికుడైన అరవింద్ అలాంటి కోరిక కోరుతాడని ఊహించలేదు పావని. నిరాకరించినందుకు అరవింద్ అన్న మాటలు ఆమె ఎదలో శూలాలై గుచ్చుకున్నాయి.

యాధృచ్ఛికంగా ఆ మరునాడే ఆషాఢమాసం అవడంవల్ల సాంప్రదాయం ప్రకారం పావని తల్లిగారింటికి వచ్చేసింది.

★★★

తొలిసారి అత్తవారి ఇంటి నుండి వచ్చిన పావనిని ఒళ్లో చేర్చుకుంది తల్లి జానకమ్మ.

ఇక పావని బామ్మ వర్ధనమ్మ అయితే మనవరాల్ని చూడగానే ప్రాణం లేచొచ్చినట్టయింది. ప్రేమగా వళ్లంతా నిమిరింది.

''అమ్మో గడుసుపిల్లా మొగుడ్ని బాగానే వల్లో వేసుకున్నావే'' ముసిముసిగా నవ్వులు నవ్వుతూ నర్మగర్భంగా పలికింది వర్ధనమ్మ.

''పో బామ్మా...'' అంటూ తుర్రున పెరట్లోకి పారిపోయింది పావని. పావనికి అమ్మ దగ్గరకంటే బామ్మ దగ్గరే చనువెక్కువ.

పావని అలవాట్లు, అభిరుచులు బామ్మకు బాగా తెలుసు. బాంధవ్యాన్ని మించిన ఫ్రెండిషిప్ వుంది ఇద్దరి మధ్య.

వచ్చిన వారం రోజులుగా మనవరాలి ప్రవర్తనలో మార్పు గమనించింది బామ్మ మాత్రమే.

పావనిలో ఇదివరకున్న చిలిపితనం కనిపించడంలేదు. ఎప్పుడూ స్తబ్దుగా వుంటోంది. సహజంగా ఆ ఈడు ఆడపిల్లల్లో కనిపించే చలాకీతనం కొరవడింది. కొత్త కాపురంలో ఏదో కలతలు పొడసూపి వుండొచ్చని గ్రహించింది వర్ధనమ్మ.

ఓ రోజు ఆ మిస్టరీ ఏదో తెలుసుకోవాలని నిర్ణయించుకుంది.

ఎప్పటిలా ఆ మధురగీతాల్ని ఆస్వాదించలేక పోతోంది.

కళ్లల్లో వెన్నెల వెలుగు స్థానే రాలడానికి సిద్ధంగా వున్న కన్నీళ్లు కనిపించాయి. పావని చుబుకం పట్టుకుని తనవైపు తిప్పుకుంది వర్ధనమ్మ. పావని కళ్లల్లోంచి జలజలా కన్నీళ్లు రాలాయి.

''బామ్మా...'' అంటూ వర్ధనమ్మ వళ్లో చేరి బావురుమంది పావని. కొద్దిసేపు అయిన తరువాత అనునయంగా మనవరాల్ని అడిగింది.

''ఏమయిందమ్మా? అతను నిన్ను సరిగ్గా చూడట్లేదా? నిన్నేమన్నా బాధపెట్టాడా?''

ఆ లాలనకే కరిగిపోయింది పావని. నెమ్మదిగా చెంగుతో కళ్లొత్తుకుంది. తన విశాలమైన కళ్లను టపటపలాడిస్తూ ఎలా చెప్పాలో అర్థంకాక ఆగిపోయింది.

''సంసారమన్నాక చిన్న చిన్న తగవులు వస్తుంటాయి. అంత మాత్రానికే ఇలా బెంబేలు పడిపోతామా? ప్రతి సమస్యకూ పరిష్కారం వుంటుంది. ఏం జరిగిందో చెప్పు''

''ఉండు బామ్మా...'' అని పావని హడావుడిగా డాబా దిగి చేతిలో ఏదో పాకెట్‌తో వచ్చింది. అదేమిటి అన్నట్లుగా పావనివైపు చూసింది వర్ధనమ్మ.

''ఇదిగో చూడు బామ్మా... నేను ఇలాంటి ఉల్లిపొరలాంటి బట్టలు వేసుకోవాలిట. ఇంకా అసహ్యంగా...'' చెప్పలేక చేతుల్లో మొహం దాచుకుంది.

''పిచ్చిపిల్లా ఏమయిందో చెప్పమ్మా''

''ఓరోజు ఈ పల్చటి నైటీ తెచ్చి వేసుకోమన్నాడు. అయిష్టంగానే ఒప్పుకున్నాను. ఇంకో బూతు పుస్తకం తెచ్చి చూపించాడు. అందులో ఆడామగా విచ్చలవిడిగా ఉన్నారు. అందులోలా నన్ను సిద్ధపడమన్నాడు. నేను నిరాకరించాను. దాంతో నావల్ల సుఖంలేదంటూ కేకలేసాడు...'' ఇంకా ఏదో చెప్పబోతున్న పావనిని వారించింది వర్ధనమ్మ. ఆమెకు విషయం అర్థమయింది.

పిదప కాలం పిదప బుద్ధులు, పిదపకాలపు మనుషులు అని మనసులో తిట్టు కుని కాసేపు దీర్ఘాలోచనలో మునిగింది బామ్మ. ఓ అయిదు నిముషాల అనంతరం మనవరాలిని దగ్గరగా తీసుకుని హితబోధ చేయసాగింది.

''పావనీ... పెళ్లికి ముందు ఈ మొగాళ్లంతా బ్రహ్మచారులుగా వుంటారు. బ్రహ్మచారీ శతమర్కటః అన్న సంగతి వినే వుంటావు. ఇలాంటి బ్రహ్మచారులంతా ఓ చోట కూడి సున్నితంగా ఉండాల్సిన శృంగారంపట్ల అనేక అవాస్తవిక ఊహలు ఊహిస్తూ ఊహల్లో విహరిస్తూ వుంటారు. దానికి తగ్గట్టుగా నేటి సమాజంలోని బూతు సాహిత్యం, విచ్చలవిడిగా ప్రదర్శితమవుతున్న శృంగార సినిమాలు వాళ్లను నిజంగా కోతులను చేస్తున్నాయి.

శృంగారం అంటే సుతారంగా మీటాల్సిన వీణలాంటిది.

## A జోక్స్

**పులి**

ఓ యువకుడు బస్సెక్కేసరికి అంతా రద్దీగా వుంది. ఒక సీట్ దగ్గరకెళ్లి ''ముసలోడా! వక్కికి జరుగు. నేను పులిబిడ్డని కూర్చోవాలి.'' అంటూ అమర్యాదగా అడిగాడు. ఆ ముసలాయన నొచ్చుకోకుండా పక్కకి జరిగి ''అలాగా బాబూ! పులిబిడ్డవా? పులి మీ యింటికి వచ్చిందా? మీ అమ్మే అడవికి వెళ్లిందా?'' అని చురకేశాడు.

-టి.వి.నారాయణ (సూర్యాపేట)

★★★

**బాగుండదేమో!**

''తాత్కాలిక గర్భనిరోధకాన్ని సూచించమంటున్నారు... మీరు ఇప్పుడప్పుడే పిల్లలు వద్దనుకోడానికి కారణం?'' అడిగింది డ్యాక్టరు.

''పెళ్లి కాకుండా పిల్లల్ని కనడం బాగుండదేమోనని డ్యాక్టర్'' సిగ్గుపడుతూ చెప్పిందా అమ్మాయి.

-కారుదుంప శ్రీనివాసులు (నారాయణరెడ్డిపేట)

నిపుణుడైన వైణికుడి చేతిలో వీణ వేయి రాగాలను ఆలపిస్తుంది. చేతకానివాడి చేతిలో కర్ణకఠోర శబ్దాలే వినిపిస్తాయి. అన్నట్లు నీ భర్త నీకు అనుకూలంగా వుండాలంటే నీవు నీ భర్తకు అనుకూలంగా మారాలి. వుండాల్సిందే పిచ్చిపిల్ల''

శ్రీకృష్ణ భగవానుడి ముందు పార్థుడిలా పావని బామ్మ చెప్పేది శ్రద్ధగా వింది. ఓ పావుగంట సుదీర్ఘోప న్యాసం అనంతరం పావని చెవిలో ఓ రహస్యాన్ని ఊదింది. ఆ ప్రణయ గీతా రహస్యాన్ని శ్రద్ధగా వింది.

అది విన్న పావిన కళ్లు మిలమిల మెరిసాయి.

'' చాలుగానీ రేపు ఉదయం మీ ఆయన కు ఫోన్‌చేసి రాత్రికల్లా రప్పించు. మిగతా కథ నేను నడిపిస్తాను'' అంటూ ధీమాగా పలికింది వర్ధనమ్మ.

**ఓరోజు ఈ పల్చటి నైటీ తెచ్చి వేసుకోమన్నాడు. అయిష్టంగానే ఒప్పుకున్నా ను. ఇంకో బూతు పుస్తకం తెచ్చి చూపించాడు. అందులో ఆడామగా విచ్చలవిడిగా ఉన్నారు. అందులోలా నన్ను సిద్ధపడమన్నాడు. నేను నిరాకరించాను. దాంతో నావల్ల సుఖంలేదంటూ కేకలేసాడు...''**

★★★

పావనికి ఒంట్లో బాగాలేదన్న కబురు విని పరుగెత్తుకొచ్చాడు అరవింద్. గదిలో సూట్‌కేసుతో అడుగుపెట్టిన అరవింద్‌ను చూస్తూనే ముసిముసిగా నవ్వులు నవ్వుకుంది వర్ధనమ్మ.

''పావనికి ఏమైంది?'' ఆత్రంగా అడిగాడు అరవింద్.

''ఏమైందో ఏమో? మాకేం చెప్పట్లేదు. సమయానికి మీ మామగారు, అత్త గారు ఊళ్లో లేరు నాయనా. అందుకే నిన్ను పిలిపించా. బడలిక మీదనున్నావేమో వేణ్ణీళ్లు పెట్టాను. ముందు స్నానం చేసిరా'' అంది వర్ధనమ్మ.

అరవింద్‌కైతే ఎప్పుడెప్పుడు పావనిని చూద్దామా అని ఆత్రంగా వుంది. గబగబా స్నానం చేసి పావని గదిలోకి వెళ్తున్న అరవింద్‌ను ఆపింది వర్ధనమ్మ.

''మంచి ఆకలిమీద వున్నట్టున్నావు. భోంచేద్దువుగానిరా బాబు'' అనేసరికి గతుక్కుమన్నాడు అరవింద్. ఎందుకంటే ఆకలి అనే పదం తనకు పావనికి మధ్య నున్న కోడ్ వర్డ్. ఈ ముసలావిడకు ఎలా తెలిసిందబ్బా అనుకున్నాడు మనసులో.

''మరి...పావని'' అంటూ నీళ్లు నమిలాడు.

''అంతగా దిగులు పడాల్సిన పనిలేదు. ఒంట్లో కొంచెం నలతగావుంది అంతే. ఇంట్లో ఎవ్వరూలేరుకదా అని నిన్ను పిలిపించా. పద పద భోంచేద్దువుగాని'' అంటూ వంటింట్లోకి దారితీసింది.

పీటవాల్చి వెండిపళ్లెంలో వేడివేడిగా అన్నం వడ్డించింది. గుత్తివంకాయ కూర, ములక్కాయ సాంబారు, ఉలవచారు, గుమ్మడికాయ వడియాలు, మాగాయ, మీగడ పెరుగు అవన్నీ భోజన ప్రియుడైన అరవింద్‌కు ఇష్టమైన ఐటమ్స్. బామ్మ కొసరి కొసరి కమ్మని నెయ్యి వేసి వడ్డించడంతో సుష్టుగా భోజనం చేసాడు. చివరన మినపసున్నుండలు రెండు లాగించేసరికి ఒళ్లంతా మత్తులాంటిది ఆవహించింది అతనికి. చెయ్యి కడుక్కుని ఇప్పటికైనా వదులుతావా అన్నట్లుగా బామ్మవైపు జాలిగా చూసాడు.

బామ్మ కొంటెగా అతని చేతికి మంచినీళ్ల చెంబుని ఇచ్చి ''నేను పక్కింటి అనసూయమ్మగారింటికి ఆవిడకి తోడుగా పడుకోవడానికి వెళ్తున్నాను. వీధి తలుపేసుకో జాగ్రత్త. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్'' అంటూ ముసిముసిగా నవ్వులు నవ్వుతూ వెళ్లిపోయింది.

అరవింద్‌కైతే అంతా విచిత్రంగా వుంది. బయట వీధి తలుపేసి పావని గదిలోకి అడుగుపెట్టిన అతనికి సంభ్ర మాశ్చర్యంతో నోట మాట రాలేదు.

గదిలో పందిరి మంచం పూల రథంలాగుంది. దానిపైనున్న పావని అతనికంటికి రతీదేవిలా కనిపించింది. తను తెచ్చిన పాముకుబుసంలాంటి పల్చని నైటీ వేసుకుని వుంది. పల్చని నైటీలోంచి పసిమి వర్ణపు పావని అందాలు చూడగానే అరవింద్ గుండె మెలిపెట్టినట్టయింది. గదిలో అగరొత్తుల పరిమళం, పందిరిమంచంపై మత్తెక్కించే సువాసనలు వెదజల్లే మల్లెపూలు వెరసి అరవింద్‌కు మళ్లీ తన శోభనపు రాత్రి గుర్తొచ్చింది.

తేడా అల్లా ఆ రోజు తాను మంచంపై వున్నాడు. పావని పాలగ్లాసుతో గదిలోకి ప్రవేశించింది. మరి ఈనాడు పావని మంచంపై వుంది. నీళ్లచెంబుతో తాను. నీళ్ల చెంబు పక్కనున్న స్టూలుపైపెట్టి చిన్నగా దగ్గాడు. పావని నెమ్మదిగా కళ్లు విప్పింది. ఆ చూపులు మన్మధుడి బాణం ఎక్కుపెట్టినట్టయింది.

''రండి...'' హస్కీగా వుంది పావని వాయిస్.

''ఏమైంది... పావనీ'' ప్రేమగా పక్కన కూర్చుంటూ అడిగాడు.

''ఎవరికీ చెప్పలేని బాధ. మీరు మాత్రమే తీర్చగల బాధ'' ఆమె ఒక్కొక్క మాట మన్మధ శరాలై అతని గుండెలో గుచ్చుతున్నాయి.

''కోపం పోయినట్టేనా?'' కొంటెగా అడిగింది.

''నిన్ను చూడడంతోనే హుష్‌కాకీ'' అంటూ ఆమె చెంతచేరి ఆమెను ఆర్తిగా హత్తుకున్నాడు.

ఆమె అలాగే అతని తలను తన గుండెలకేసి హత్తుకుంది. పూలచెండులో తలదాచుకున్నట్టుంది అతనికి.

సుఖ పారవశ్యపు క్రీడలో తొలి అంకానికి తెర తీస్తున్నట్లుగా తేనెలూరే ఆమె పెదవులు అందుకున్నాడు అరవింద్. అయిదు నిముషాలనంతరం గబుక్కున లేచి లైట్ స్విచ్‌పై చెయ్యివేసి లైటు ఆర్పబోయాడు. సున్నితంగా అతన్ని వారించింది.

పాలవెన్నెలలాంటి వెలుగులోనే అందాల విందు సాగింది. చెలరేగిన పావని చేష్టలకు అరవింద్ అచేతనుడై చూస్తుండిపోయాడు.

తొలికోడి కూసే సమయానికి అరవింద్ చెవిలో గోముగా అడిగింది ''అలసి పోయావా?'' అని.

కళ్లు కూడా విప్పలేనంత నిస్త్రాణ ఆవహించింది అరవింద్‌కు. ''థాంక్యూ డార్లింగ్'' అంటూ సోలిపోయాడు.

''థాంక్యూ నాకు కాదు చెప్పాల్సింది బామ్మకు'' మనసులో అనుకుంది ఆనం దంతో. లైటు ఆర్పి పడుకోగానే చెవిలో బామ్మ మాటలు గింగురుమ న్నాయి.

''మగాడి ఆవేశం సముద్రంలో పుట్టిన అలలాంటిది. ఎంత వేగంగా, ఉద్రేకంగా ఉరికురికి వచ్చినా తీరాన వున్న గండశిలను తాకగానే అల విరిగి చెల్లాచెదురై పడిపో తుంది. కానీ శిల చెక్కు చెదరదు. మగాడు అల అయితే స్త్రీ గండ శిలలాంటిది. ఎలాంటి మొగాడైనా చొరవ చూపించే స్త్రీ ముందు తల వంచాల్సిందే. అయితే మన పురుషాధిక్య సమాజంలోని కట్టుబాట్లు, నీతి సూత్రాలు, ధర్మాలు స్త్రీని జడంగా తయారు చేస్తున్నాయి. ఆ జడత్వాన్ని వదులుకున్నావంటే నీ సంసారంలో కలతలకు అవకాశమే రాదు''

బామ్మ చెప్పింది అక్షరాలా నిజమైంది. ఆ రాత్రి తరువాత వాళ్ల కాపురంలో ఏనాడూ కలతలు పొడసూపలేదు. ★

